REGD. No. HNL 18 ESTD. 1930 — 14-6-1991 — శుక్రవారం — రూ. 1-50 పై

# జమీన్‌రైతు

సంపుటి: 62 సంచిక 24 — స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు — మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి — సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

శుభాకాంక్షలు
మా మిత్రుడు
డా॥ వి. శివప్రతాప్‌రెడ్డి
కంటి వైద్యంలో అత్యుత్తమ శిక్షణకు ఆస్ట్రేలియావెళ్ళిన శుభసందర్భంలో హృదయపూర్వక శుభాకాంక్షలు.
రొటేరియన్ డి. సి. హరిబాబు

# మంత్రివర్గం విస్తరించక తప్పదా?

ఎన్నికల అధ్యాయం చివరి ఘట్టంలోకి వచ్చేశాక, రాజకీయవాదులదృష్టి మంత్రి వర్గ విస్తరణ, కేంద్ర మంత్రివర్గం ఏర్పాటులో ఆంధ్ర నాయకుల పాత్ర వంటి అంశాలపై మళ్ళుతున్నది. శనివారం నాటికి అన్ని నియోజకవర్గాలలో పోలింగు రీపోలింగులు పూర్తవుతాయి 18 తేది సాయంత్రానికి మొత్తం నియోజకవర్గాల ఫలితాలు వెల్లడవుతాయి. ఎన్. టి. రామారావు ఎంత కల్లు తాగిన కోతిలాగా గంతులు వేస్తున్నప్పటికీ, కేకలు పెడుతున్నప్పటికీ రాష్ట్రంలో ఈ సీసం 85 స్థానాల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపు ఖాయమనే నిశ్చితాభిప్రాయంలో వున్నారు పరిశీలకులు. ఎన్. టి. రామారావు దూషణలు, వేషాలు విలాపాలు, ఉక్రోషాలను వినోద దృశ్యంతో తప్ప రాజకీయ ఆసక్తితో ప్రజలు గమనిస్తున్నట్లు కన్పడడం లేదు రాజకీయంగా ఆయన ప్రజలలో క్రెడిబిలిటి కోల్పోయాడు.

ఆంధ్రనుంచి 85 మంది కాంగ్రెస్ ఎమ్పీలు ఢిల్లీకివెళ్ళితే, కేంద్రమంత్రివర్గ నిర్మాణంలో వారిది చాలా కీలకపాత్ర అవుతుంది. కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా అవిర్భవించినప్పటికీ మొత్తం సీట్లసంఖ్య 800 మించకపోవచ్చుననే వార్తలు వెలువడుతున్న తరుణంలో ప్రతిపక్ష లోక్‌సభ సభ్యులూ

**హైదరాబాదు వార్తా కథనం**

విలువైనవ్యక్తిగా పరిగణింపబడడం సహజం. దీనికి తగ్గట్టే ఢిల్లీపీఠం ఆశిస్తున్న శరద్‌పవార్, ఎన్. డి. తివారి, ప్రధాని చంద్రశేఖర్ వంటి నాయకులంతా ఆంధ్ర నాయకులను మంచిచేసుకోవడానికి ప్రయత్నాలారంభించారు. కాంగ్రెసుకు వుండేది ముఖ్యంగా ముగ్గురు ముఖ్య మంత్రులు అందులో ఒకరు నాయకత్వ పోటీలో వున్నారు. మిగిలిన ఇద్దరు- జనార్దనరెడ్డి, బంగారప్ప; కొత్త ప్రధాని నియామకంలో వీరిది చాలా కీలకపాత్ర కాబోతుంది.

ఇక కొత్త ప్రత్యేక రాష్ట్ర రాజకీయాలలోనూ ఎన్నికల తర్వాత చాలా ఆసక్తికర పరిణామాలు సంభవించనున్నాయి. ఢిల్లీ గొడవల పరిష్కారం కాగానే మొదట ప్రస్తావనకు వచ్చేది మంత్రివర్గ విస్తరణ. డిసెంబరు నుంచి రేపు మాపు అంటూ వాయిదా వేస్తూవస్తున్నారు ముఖ్యమంత్రి. ఇక ఆపడం తప్పదు. ఇంతకముందైతే ఢిల్లీ అనుమతి రావలసనే సాకు దొరికేది. ఇప్పుడా అవకాశంలేదు ఏ నిర్ణయమైనా ముఖ్యమంత్రి స్వయంగా తీసుకోవాలే తప్ప, ఢిల్లీవైపు చూడాల్సిన అవసరం వుండదు. ఎమ్మెల్యేల నోరు పెరగడానికి కూడా దోహదం చేసే పరిణామం ఇది. నిస్త్రీ సందేశంద్వారా ముఖ్యమంత్రుల పేర్లు ఖరారుచేసే కాలం చెల్లిపోయింది. ఇప్పుడు ఎమ్మెల్యేలమాటకూ 'స్తోమాబలం' చూడమంటాడు. ముఖ్యమంత్రి వ్యక్తిగత సమర్థత, రాజకీయ చతురతపైనే వీరిని పట్టుకరావాలి. అందుకు మంత్రివర్గ విస్తరణ తప్పనిసరి!

పోతాయి అదృష్టిలో చూసినప్పుడు పనిభారం పంపకం పెట్టడానికైనా మంత్రులను నియమించడం అవసరం వాయిదాకు ఏ రూపంలోనూ ఆస్కారంలేదు

**★ ఢిల్లీ ప్రభుత్వ ఏర్పాటులో ఆంధ్ర ఎమ్పీలకు,ముఖ్యమంత్రికి కీలకపాత్ర**

**★ అధిష్టానవర్గం అదృశ్యం కావడంతో ఎమ్మెల్యేలకు స్వతంత్రం లభిస్తుందా?**

ప్రభుత్వంలోని 60 శాతం శాఖలు ఇప్పుడు జనార్దనరెడ్డిగారిచేతిలోవున్నాయి. 24 గంటలు పనిచేసినా వాటిఫైళ్లన్నింటినీ పరిష్కరించడం అలివయ్యే విషయంకాదు. పైగా ఇకనుంచి ఢిల్లీ రాకపోకలు ఎక్కు

మంత్రివర్గ విస్తరణలో చెన్నారెడ్డి, రాజశేఖరరెడ్డి అనుచరులకు తగిన స్థానం ఇవ్వవలసివచ్చేట్లుంది. చెన్నారెడ్డి శిష్యులకు ఎన్ని పదవులు పంచిపెట్టినా, వాడు

—తరువాయి 8 పేజీలో

NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS

N.C.S. RESIDENTIAL JUNIOR COLLEGE — EXCELLENCE — NELLORE

**NCS రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి**

రోహిణినగర్ (ముత్తుకూరు రోడ్డు), నెల్లూరు–3 (ఆం.ప్ర.) ☎ 23538, 26648

(గత 8 సంవత్సరములుగా తల్లిదండ్రుల విశ్వాసము చూరగొన్న నెల్లూరు సెంట్రల్ స్కూల్ మేనేజిమెంటువారిచే నిర్వహించబడు సంస్థ)

ఎ పి. స్టేట్ సిలబస్‌తో ఇంటర్ సైన్సెస్ మాత్రమే

అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఇంటర్ బోధన, ఎంసెట్ శిక్షణ ఇవ్వబడును.

గ్రూపులు : యం.పి.సి. మరియు బై.పి.సి. మీడియం : ఇంగ్లీషు మరియు తెలుగు

బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదు.

నెల్లూరు పట్టణములో నివసించు విద్యార్థులకు సెమి-రెసిడెన్షియల్ (డే స్కాలర్లకు ప్రవేశము) వసతి కలదు. బస్సు సౌకర్యము బాలికలకు మాత్రమే

1991-92 సం॥ జూనియర్ ఇంటర్‌నందు చేరగోరు విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

పూర్తి వివరములకొరకు పై అడ్రసులోకాని లేక NCS ఆఫీసు, గాంధీనగర్. (కో-ఆపరేటివ్ బ్యాంకు వెనుక), నెల్లూరు-1లోకాని సంప్రదించండి.

K. S. RAO
CORRESPONDENT

